ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 01 సంచిక - 313 పేజీలు - 04 వెల - 05/- బుధవారం 24 జూలై 2024



# ఏపీకి నిర్మలమ్మ వరాలు..

- అమరావతి నిర్మాణానికి 15 వేల కోట్ల రూపాయలు
- పోలవరం నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా నిధులు విడుదల
- విశాఖ, చెన్నై, ఓర్వకల్లు పారిశ్రామిక అభివృద్ధి
- విశాఖ స్టీల్ ప్లాంట్ కు 620 కోట్లు
- విశాఖ, చెన్నై పారిశ్రామిక కారిడార్ లో నోడ్ లకు ప్రత్యేక సాయం

2 లో



## నీట్ పరీక్ష మరోసారి నిర్వహించాల్సిన అవసరం లేదు: సుప్రీంకోర్టు




ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 23:
నీట్ పేపర్ లీక్ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసింది. సీజేఐ డీవై చంద్రచూడ్ ధర్మాసనం కీలక తీర్పు వెలువరించింది. నీట్ యూజీ ప్రశ్నాపత్రం లీకైన మాట వాస్తవమేనని నిర్ధారించింది. బీహార్ లోని హజారీబాగ్, పాట్నాలోనూ పేపర్ లీకైందని తెలిపింది. 150 మంది విద్యార్థులు నీట్ పేపర్ లీక్ తో లబ్ధి పొందారని సీజేఐ బెంచ్ వెల్లడించింది. అయితే, దేశమంతా నీట్ పేపర్ లీకైనట్లు ఆధారాలు లేవని, అందువల్ల నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. నీట్ ఎంట్రన్స్ రద్దు చేయాలన్న వాదనలో అర్థం లేదని, నీట్ పరీక్ష రద్దు చేస్తే 24 లక్షల మందిపై ప్రభావం పడుతుందని అభిప్రాయపడింది. లీక్ తో లబ్ధి పొందిన విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని సుప్రీం ఆదేశించింది. నీట్ నిర్వహణలో లోపాలు ఉన్నాయని అభిప్రాయపడింది. కాగా, సుప్రీం కోర్టు ఆదేశాల నేపథ్యంలో, నీట్ యూజీ ప్రవేశాల కౌన్సిలింగ్ కు మార్గం సుగమం అయింది.

## ఏపీ అభివృద్ధి కి తోడ్పాటునిచ్చేలా కేంద్ర బడ్జెట్.!

సీఎం చంద్రబాబు

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 23:
కేంద్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్ని విధాలా తోడ్పాటు ఇచ్చేలా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. తాము పెట్టిన ప్రతిపాదనలు చాలా వరకూ ఆమోదించారని ఆయన తెలిపారు. రాజధాని నిర్మాణానికి పెద్దమొత్తంలో నిధులు ఇవ్వడం వల్ల ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని, దీని వల్ల రాష్ట్రానికి పన్నుల రూపేణా ఆదాయం పెరుగుతుందని వివరించారు. నిధులు ఏ రూపేణా వచ్చినా, అది రాష్ట్రానికి ఎంతో ఉపయోగమని తెలిపారు.



రాష్ట్రం ఆర్థికంగా ఎంతో కూరుకుపోయి ఉందన్న చంద్రబాబు, అందుకు ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయని వెల్లడించారు. కేంద్ర బడ్జెట్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో ముచ్చటించారు. రాజధాని నిర్మాణం బండి వేగం పుంజుకోవాలంటే ఈ నిధులు ఎంతో ఉపకరిస్తాయన్నారు. వివిధ ఏజన్సీల ద్వారా వచ్చే నిధులు కొన్ని అప్పు రూపేణా అయినా, దాదాపు 30ఏళ్ల తర్వాతే తీర్చేదన్న సీఎం, అది అప్పటికి అంత భారమేమీ కాదని అన్నారు. వివిధ ఏజెన్సీల నుంచి వచ్చే అప్పును కేంద్రం తన పూచీకత్తుతో ఇస్తుందనీ, మరికొంత గ్రాంట్ కూడా కలిసి ఉంటుందని తెలిపారు. వచ్చే నిధుల్లో కొంత కేంద్ర గ్రాంట్ కూడా కాపిటల్ అసిస్టేన్స్ రూపేణా కలుస్తుందన్న ముఖ్యమంత్రి అది లాభమేనన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ఇంత మేర నిధులు అని పెట్టకపోయినా పూర్తి చేసే బాధ్యత తమదే అని కేంద్రం చెప్పటం మనకి చాలు కదా అని వ్యాఖ్యానించారు. వెనకబడిన జిల్లాలకు ఇచ్చే సాయం బుందేల్ ఖండ్ ప్యాకేజీ తరహాలో ఉంటుందని తమకు సమాచారముందన్న చంద్రబాబు.. ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పారిశ్రామిక రాయితీలు కూడా ఈ ప్యాకేజీలో భాగంగా వచ్చే అవకాశం ఉందని అన్నారు.

మిగతా 2లో

## గత ప్రభుత్వం నిధులన్నీదారి మళ్లించింది

### - అక్రమాలలెక్క తేలుస్తాం.!
### -ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 23:
గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం 14, 15 ఆర్థిక సంఘం నిధులను దారి మళ్లించి పంచాయతీలను నిర్వీర్యం చేసిందని శాసనమండలిలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్‌లకు కనీస గౌరవం లేదని ప్రస్తావించారు. దీనిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు వచ్చినా పంచాయతీ ఖాతాలకు వెళ్లలేదని చెప్పారు. పంచాయతీలకు విడుదల చేసిన 9 వేల కోట్ల రూపాయల గ్రాంటును గత ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో పంచాయతీ నిధుల మళ్లింపుపై కమిషన్ వేసి అక్రమాలపై నిగ్గు తేలుస్తామని పవన్ కల్యాణ్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీలో అనేక అక్రమాలు, అవకతవకలు జరిగాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. అక్రమాలపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. పరకామణి నిధుల లెక్కింపులో రవికుమార్ అనే వ్యక్తి వల్ల రూ. 100 కోట్ల పైనే టీటీడీకి నష్టం వచ్చిందని తనకు ఫిర్యాదు అందినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో దీనిపై కేసు నమోదు చేసి లోక్ అదాలత్ ద్వారా కాంప్రమైజ్ చేశారన్నారు. తిరుమలలో జరిగిన అనేక అక్రమాల నేపథ్యంలో ప్రక్షాళనకు సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారన్నారు.



దీంతోపాటు పవిత్రమైన తిరుమలను గంజాయికి మాఫియా కేంద్రంగా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం మార్చిందని మండిపడ్డారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా భక్తులనుంచి రూ. 1,300 కోట్లు వసూలు చేశారని, అందులో రూ. 1000 కోట్లే బ్యాంకులో డిపాజిట్ చేయగా మిగతా రూ. 300 కోట్లు ఏమయ్యాయో తేలాల్సి ఉందన్నారు. భగవంతుని సొత్తు దొంగలపాలవుతుందన్న ఆయన శ్రీవాణి ట్రస్ట్ నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకుంటామన్నారు.

## ఇవి బడ్జెట్ పద్దులా... లేక ఎన్నికల మేనిఫెస్టో హామీలా?

### కేంద్ర బడ్జెట్ పై షర్మిల విమర్శనాస్త్రాలు

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 23:
ఇవి బడ్జెట్ పద్దులా, లేక ఎన్నికల మేనిఫెస్టో హామీలా? అంటూ కేంద్ర బడ్జెట్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ధ్వజమెత్తారు. నిర్దిష్టమైన లెక్కలు లేవు, నెంబర్లు లేవు, కేవలం ఇది చేస్తాం, అది చేస్తాం, ఇది చేస్తాం అని చెప్పి యావత్ దేశాన్ని, అన్ని వర్గాలను, అన్ని ప్రాంతాలను ఎన్డీయే సర్కారు తీవ్ర అసంతృప్తికి గురిచేసిందని విమర్శించారు. కేంద్రం ఇవాళ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆమె స్పందించారు. ఏపీ విషయానికొస్తే... మరోసారి ప్రత్యేక హోదా ఊసు లేకుండా, విభజన చట్టంలోని అనేక అంశాలను బూజు పట్టించారని అన్నారు. అటు రాష్ట్ర ప్రజల ఆశలను, ఇటు కూటమి పొత్తు ధర్మాన్ని రెండింటినీ నిలువునా దగా చేశారని షర్మిల మండిపడ్డారు. ఈ బడ్జెట్ లో ఏపీకి ఇచ్చిన హామీలే ఈ మోసానికి నిదర్శనమని విమర్శించారు. దశాబ్ద కాలంగా కష్టాలు ఎదుర్కొంటున్న ఏపీని ఎన్డీయే ప్రభుత్వం మరోసారి నిరాశకు గురిచేసిందని అన్నారు.



దేశ భవితకు సంబంధించిన బడ్జెట్ ను టైమ్ పాస్ డాక్యుమెంటుగా, సందు చివర కిరాణా కొట్టు పద్దుల స్థాయికి దిగజార్చిన ఘనత బీజేపీదేనని ఘాటు విమర్శలు చేశారు. దీనిని కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. పెద్ద పెద్ద మాటలు చెప్పిన టీడీపీ, జనసేన పార్టీలు ప్రజలకు క్షమాపణ చెప్పి రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీతో తెగదెంపులు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని షర్మిల స్పష్టం చేశారు.

## ప్రజలను మరోసారి మోసం చేయడానికె ఈ బడ్జెట్.!

### -కేంద్ర బడ్జెట్ పై ట్విట్టర్ వేదికగా వైసిపి రియాక్షన్.

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 23:
2014-19 మధ్య ఎన్డీయేలో టీడీపీ భాగస్వామిగా ఉన్నప్పుడు కూడా లాంటి హడావుడే చేశారని, ఇలాంటి ప్రచారాలు చేసుకునే డబ్బా కొట్టుకున్నారని వైసీపీ విమర్శించింది. '2016 సెప్టెంబరులో ప్రత్యేక హోదాకు బదులు ప్రత్యేక ఆర్థిక సహాయంకు అంగీకరించి చంద్రబాబు ఏపీ ప్రజలను దారుణంగా మోసంచేశారు. మిగతాది 4లో...



# కేంద్ర బడ్జెట్లో ఏపీకి పెద్దపీట.!




**-కేంద్ర బడ్జెట్ లో ఏపీకి నిధులు కేటాయించే విషయంలో చంద్రబాబు నాయుడు చొరవ అమోహం.**
**-ఏపీకి నిధులు తీసుకొని రావాలంటే అదోక చంద్రబాబు నాయుడు కే సాధ్యం.**
**-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 23: 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ మేరకు కేంద్రంలో ఎన్డీఏ సంకీర్ణ సర్కార్ ఏర్పడేందుకు కీలక పాత్ర పోషించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈసారి బడ్జెట్‌లో పెద్దపీట వేశారని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయించే విషయంలో చంద్రబాబు చొరవ చాలా అమోహమని వారి ముందు చూపుతోనే మనకి ఈ బడ్జెట్లో అధిక నిధులు కేటాయించుకోవడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవసరాలను గుర్తించి రాజధాని, పోలవరం, పారిశ్రామిక రంగాలపై దృష్టి సారించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మంత్రి ఎన్ఎండి ఫరూక్ రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం నుంచి వచ్చే సహకారం రాష్ట్ర పునర్నిర్మాణానికి ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. అలాగే ఇది కూటమి ప్రభుత్వము యొక్క విజయం అన్నారు . అంతేకాకుండా రాష్ట్రంలో ఉత్తేజాన్ని, విశ్వాసాన్ని నింపే బడ్జెట్‌ను సమర్పించినందుకు కేంద్రానికి కృతజ్ఞతలు తెలియజేశారు. దీంతో రాష్ట్రంలో అభివృద్ధి పథంలో మళ్లీ పరుగులు పెట్టబోతోందని అన్నారు.

# పోలీసుల విస్తృత దాడులు.. కేసులు నమోదు.

**-నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 23:
నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల అడిషనల్ కె.ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో నంద్యాల జిల్లాలో అన్నీ పోలీసు స్టేషన్ పరిదులలో నాటు సారాయిపై విశ్రుత దాడులు నిర్వహించడం జరిగింది.ఈ దాడులలో 02 కేసులు నమోదుచేసి10 లీటర్ల సారాయిని స్వాదినం చేసుకోవడం జరిగింది. నంద్యాల జిల్లాలోని అన్నీ పోలీసు స్టేషన్ పరిధిలలో గల అదికారులు వారి సిబ్బంది సహాయంతో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు చేపట్టగా మొత్తం 16 కేసులు నమోదు కావడం జరిగింది. ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా 16 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేయడం జరిగింది.

నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల పోలీసు స్టేషన్ పరిదిలోని తిమ్మనాయుడిపేట గ్రామ సమీపంలో పేకాట అడుచున్నారనే సమాచారం మేరకు గోపినాథ్ ఇన్స్పెక్టర్ ఆద్వర్యంలో దాడులు చేసి పేకాట ఆడుతున్న 08 మదిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 12,430/- రూపాయాలను స్వాదినం చేసుకోవడం జరిగింది. మరియు ఒక మట్కా కేసు నమోదు 2050/- రూపాయాలు స్వాదీనం చేసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఎవరైనా నాటు సారాయిని తయారీ,రవాణా,విక్రయం చేసినవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, మరియు పలుమార్లు కేసులలో ఉన్నవారు వారి ప్రవర్తనలో మార్పు రాకపోతే పిడి ఆక్ట్ నమోదు చేస్తామని, చట్ట వ్యతిరేఖ అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగింది అని తెలియాయజేశారు.

# సేంద్రియ వ్యవసాయంతో రైతులకు అధిక లాభాలు

**-పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన. -మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వర్ రెడ్డి**




ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై 23:
మహానంది మండలం నందిపల్లె గ్రామంలో పొలంబడి కార్యక్రమంలో భాగంగా రైతులకు గ్రామ సభను మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ గ్రామ సభలో 25 ఎకరాలలో, 30 మంది రైతులను ఎంపిక చేసుకొని, మేలైన సాగు యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ పొలంబడి కార్యక్రమాన్ని వరి పంటపై ప్రతివారం నిర్వహిస్తామని,ఈ పొలంబడి యొక్క ముఖ్య ఉద్దేశ్యం,పర్యావరణానికి హాని కలగకుండా, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే పద్ధతుల గురించి రైతులకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ పొలంబడిలో 14 శిక్షణా తరగతులు ఉంటాయని, ఈ పొలంబడి యొక్క ముఖ్య ఉద్దేశ్యం, నాణ్యమైన దిగుబడిని తీసుకురావడం అని తెలిపారు.కోత తరువాత వరి ధాన్యాన్ని ల్యాబ్ లో పరీక్షించిన తర్వాత, నాణ్యతను బట్టి వారికి స్కోప్ సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని, తద్వారా వారు మార్కెట్లో ఎక్కువ రేటు అమ్ముకునే విధంగా చేయడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు.అనంతరం రైతులు సాగు చేస్తున్న పచ్చి రొట్ట పంట అయిన జీలుగ పంటను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో విఆర్ఓ నరసింహారావు,ఏఈఓ శ్రీనివాసరెడ్డి, వి ఎ ఎ లక్ష్మీకాంత్, రైతులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య రక్షణకి ప్రాధాన్యం ఇవ్వండి

**-డిపిఓ మంజులవాణీ**







ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై 23:
ప్రభుత్వం ప్రజా రక్షణకే ప్రాధాన్యతా ఇస్తుందని నంద్యాల జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారిణి మంజులావాణీ పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. పారిశుధ్యం పై గ్రామ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉన్నాయని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా, పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.అనంతరం ఆమె పారిశుధ్య కార్మికుడు మద్దిలేటిని పూలమాల, శాలువాతో సన్మానించారు.ఆమె వెంట, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఈ ఓ ఆర్ డి శివ నాగజ్యోతి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, వెల్ఫేర్ అసిస్టెంట్ లింగమయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహానందీశ్వరుని హుండీ ఆదాయం రూ.50,11,లక్షలు.

**-ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి**



ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై 23:
మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ లెక్కింపు నిర్వహించగా దేవస్థానానికి రూ.50,11,101 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం ప్రధాన ఆలయాల్లో భక్తులు 54 రోజులపాటు సమర్పించిన, హుండీ కానుకలను ఆలయ ప్రాంగణంలోని, అభిషేక మండపంలో సిబ్బందితో లెక్కించామన్నారు.ఇందులో స్వామి, అమ్మవారి ఆలయాలలోని హుండీలతోపాటు ఇతర హుండీలను లెక్కింపు నిర్వహించగా రూ. 50,11,101 లక్షలు వచ్చిందన్నారు. ఆలయాల ద్వారా రూ.48,73,743 అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ.1,18,327 గోసంరక్షణ ద్వారా రూ.19,031వేలు, అలాగే యూఎస్ఏ 20,2 , యూఎస్ఏ 10 , 1,యూఎస్ఏ 5 ,2 యూఎస్ఏ 1 డాలర్, 7, వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో .డిసి ఎన్ శ్రీనివాస రెడ్డి, నంద్యాల ఎండోమెంట్ కార్యాలయం, దేవాదాయ శాఖా జూనియర్ అసిస్టెంట్, టి. చక్ర భరత్, మహానంది దేవస్థానం ఏ ఈ ఓ లువై .మధు,ఓ .వెంకటేశ్వరుడు, టెంపుల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్, పలు జిల్లాల భ్రమరాంబిక సేవా సమితి సేవకులు, తిరుమల బాలాజీ సేవా సమితి సేవకులు, బాలాజీ సేవా సమితి సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డికి ఘనంగా ఆత్మీయ వీడుకోలు.!







ఆంధ్రప్రగతి నంద్యాల, జులై 23:
నూతన జిల్లాలో సిబ్బంది కొరత, పరిమిత వనరులు ఉన్నప్పటికీ రీ సర్వే, భూసేకరణ, ఆర్ఓఆర్, సివిల్ సప్లై, ఎన్నికల నిర్వహణ తదితర రెవెన్యూ అంశాలలో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఎనలేని కృషిచేసి మంచి ఫలితాలు సాధించారని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.మంగళవారం రాత్రి సెంటినరీ హాలులో జిల్లా నుంచి బదిలీపై వెళ్తున్న జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డికు రెవెన్యూ యంత్రాంగం, జిల్లా అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా నుంచి బదిలీపై మంచి స్థలానికి వెళ్తున్నారని ఆ ప్రాంతపు ప్రజలకు మంచి సేవలు అందుతాయన్నారు. రెవెన్యూ శాఖలో పరిమిత వనరులతో అపరిమితమైన సవాళ్లను ఎదుర్కొని విధులు నిర్వహించి ప్రజలకు సేవలు అందించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ఎలాంటి చిన్న సంఘటనలు కూడా చోటు చేసుకోకుండా ఎన్నికలు నిర్వహించడంతోపాటు రెవెన్యూకు సంబంధించిన అనేక అంశాల్లో రాహుల్ తనదైన పాత్రను పోషించి మెప్పించగలిగారన్నారు. సీతమ్మ పేట ఐటీడీఏ పరిధిలో కూడా మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మంచి సేవలు అందించాలని కోరారు.

జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 11 నెలల కాలంలో అధికారులు, సిబ్బంది అందరి భాగస్వామ్యంతో అత్యంత బాధ్యతాయుతమైన కార్యక్రమాలు చేపట్టి విజయవంతం చేశామన్నారు. ప్రధానంగా సాధారణ ఎన్నికలు, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలు, శివరాత్రి, ఉగాది మహోత్సవాల కార్యక్రమాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండ ఘనంగా నిర్వహించగలిగా మన్నారు. జిల్లాకు వచ్చిన మొదట్లో రీ సర్వే పై ఉండే తీవ్ర ఒత్తిడిని అధిగమిస్తూ చుక్కల భూములు, అడంగల్ సవరణలు, ఆర్ఓఆర్ కేసులు, నకిలీ విత్తనాలు, సంక్షేమ హాస్టళ్లు, పౌరసరఫరాలు, టూరిజం, మైన్స్ అండ్ జియాలజీ తదితర అన్ని శాఖల సమన్వయంతో విధులు నిర్వహించి జిల్లాలో కొంతవరకు అభివృద్ధి చేయగలిగామన్నారు. రెవిన్యూ శాఖలో భూ సంబంధిత ఫైళ్లకు సంబంధించి డ్రాఫ్టింగ్ సరిగా లేకపోవడం, సరైన డాక్యుమెంట్స్ లేకపోవడం వల్ల కొంతమేర ఆలస్యం జరిగిందని జేసీ వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన అన్ని పనులు నిర్దేశిత సమయంలో పూర్తి చేయడం సంతృప్తినిచ్చిందని తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎ. పద్మజ, ఆర్డీవోలు మల్లికార్జున రెడ్డి, యం. దాసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమామహేశ్వరి, డిఎస్ఓ వెంకటరాముడు, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, డిసిహెచ్సి జఫరూళ్ళ, డీపీఓ మంజులవాణి, సోషల్ వెల్ఫేర్ డిడి చింతామణి, ఏపిఎంఐపి పిడి సత్యనారాయణ తదితరులు పాల్గొని జాయింట్ కలెక్టర్ సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులు జాయింట్ కలెక్టర్ ను శాలువాతో ఘనంగా సత్కరించి నంది విగ్రహ జ్ఞాపికను బహూకరించారు.

# ఏపీకి అభివృద్ధి కి తోడ్పాటునిచ్చేలా కేంద్ర బడ్జెట్.!

***(మొదటి పేజి తరువాయి)*** ఇందులో నియమ నిబంధనలు పరిశీలించాక మనకు అనుకూలంగా వాటిని మల్చుకుంటామన్నారు. వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చటం ప్రకాశం జిల్లాకు ఎంతో ఉపయోగమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. కేంద్ర బడ్జెట్?లో రాష్ట్రానికి వరాల జల్లు కురిపించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరంద్రమోదీ సహా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్?కు రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు చెప్పారు. రాష్ట్రం మళ్లీ గాడిలో పడుతుందని చంద్రబాబు పేర్కొన్నారు.మన రాష్ట్ర అవసరాలను గుర్తించి రాజధాని, పోలవరం, పారిశ్రామిక రంగాలపై దృష్టి సారించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం నుంచి వచ్చే సహకారం ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి చాలా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. రాష్ట్రానికి విశ్వాసాన్ని పెంచే బడ్జెట్‌ను సమర్పించినందుకు కేంద్రాన్ని అభినందించారు. ఏపీ మళ్లీ గాడిలో పడుతోందని చంద్రబాబు పేర్కొన్నారు.

# ఏపీకి నిర్మలమ్మ వరాలు..



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 23:
బడ్జెట్?లో రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు ప్రత్యేక సాయాన్ని కేంద్రం ప్రకటించింది. అదే విధంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.
ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టానికి కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. విభజన చట్టాన్ని గౌరవిస్తూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయిస్తున్నామని ఆమె ప్రకటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు ప్రత్యేక సాయాన్ని బడ్జెట్‌లో కేటాయించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో అమరావతికి మరిన్ని అదనపు నిధులు ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు.అలాగే విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం చేస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కావాల్సిన నిధులు కేటాయింపు బడ్జెట్‌లో చేసినట్లు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడిగా ఆమె అభివర్ణించారు.భారతదేశ ఆహార భద్రతకు పోలవరం ప్రాజెక్టుఎంతో కీలకమైందనదిగా ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ చెప్పారు.ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి కూడా కేంద్రం ప్రత్యేక సహకారం ఉంటుందన్నారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు బడ్జెట్‌లో కేటాయించారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాల్లో నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామన్నారు. విశాఖ-చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు ప్రత్యేకంగా విడుదల చేయనునట్లు తెలిపారు.విభజన చట్టం ప్రకారం వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ కూడా ఉంటుందన్నారు. వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు, ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆర్థికమంత్రి స్పష్టం చేశారు.

# 108 ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక

**- సీఐటీయూ.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 23: నంద్యాల జిల్లాలో 108 లో పనిచేస్తున్నటువంటి ఉద్యోగుల నూతన జిల్లా కమిటీ ఏకీగ్రావంగా ఎన్నుకున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ, నాగరాజు సిఐటియు జిల్లా కార్యదర్శి బి బాల వెంకట్ లు తెలిపారు. నంద్యాల పట్టణంలో మంగళవారం సిఐటియు కార్యాలయంలో 108 ఉద్యోగుల నంద్యాల జిల్లా జనరల్ బాడీ సమావేశం 108 ఉద్యోగుల సంఘం జిల్లా ప్రెసిడెంట్ జీవన్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశం లో




నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.నంద్యాల జిల్లా 108 ఉద్యోగుల సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా నాయకులు జీవన్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు సిఐటియు జిల్లా కార్యదర్శి వి.బాల వెంకట్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పిల్లా శేషయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జీవన్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా మహేష్ , ప్రెసిడెంట్ గా దినేష్ కోశాధికారిగా బాలయ్య ఉపకోశాధికారిగా నాగేష్, ఉపాధ్యక్షులుగా నాగార్జున రెడ్డి, సుభాని, ఓబులేసు, డివిజన్ ఇంచార్జిలుగా సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ రెడ్డి వెంకటేశ్వర్లు మిగతా పదిమందిని కమిటీ సభ్యులుగా ఏకీభవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 108 ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి 100 మంది 108 ఉద్యోగులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి

**-పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎం డి.రఫీ.**

ఆంధ్రప్రదేశ్ నంద్యాల జూలై 23: ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అనుమతులు లేకుండా నడుపుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు నంద్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డీఈఓ సుధాకర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో కార్పొరేట్ ,ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వానిబంధనలకు విరుద్ధంగా పాఠశాల పేర్లతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థలు




నిబంధనలు తుంగలో తొక్కుతూ తరగతికి 11వేల నుంచి 15000 వరకు పుస్తకాలతో వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ తమకు ఇష్టం వచ్చినట్టుగా ఫీజులను నిర్ణయించుకొని విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ చేస్తూ, విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి పాఠశాలలను వ్యాపార సంస్థలు గా మార్చుకొని పాఠశాల ఆవరణంలోనే స్కూల్ బుక్స్,షూ, టై బెల్టు, యూనిఫాములను అమ్ముతున్నారని వారు తెలిపారు. ఇంకా కొన్ని పాఠశాలలను రేకుల షెడ్లలో నిర్వహిస్తూ, సక్రమమైన తరగతి గదులు లేకుండా పాఠశాల నడుపుతూ, కనీస సౌకర్యాలు లేకుండా పాఠశాల నిర్వహణ చేస్తూ, విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని వారన్నారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారి నంద్యాల జిల్లాలో ఉన్న కార్పొరేటు ప్రైవేట్ పాఠశాలలో పాఠశాలలు తనిఖీలు నిర్వహించి అలాంటి స్కూల్లో గుర్తింపు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యుఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారి హెచ్చరించారు. కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు షాహిద్, జిల్లా సహాయ కార్యదర్శి బాలాజీ, నంద్యాల పట్టణ నాయకులు సుధీర్, మనీ సన్నీ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి నిలువుటద్దంలా ఎన్నికల ప్రక్రియ

ఆంధ్ర ప్రగతి విశాఖపట్నం, జూలై 23: సాధారణ ఎన్నికలలో నోటాతో సహా నూటికి నూరు శాతం పోలింగ్ కై భారత ఎన్నికల కమిషనర్ నెలల తరబడి ఎంతగా పాటుపడుతున్నదో మనమందరం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో విశాఖపట్నం గాజువాక బీహెచ్ఈఎల్ ప్రాంతంలోని సంసిద్ధ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో రెండు రోజులు పాటు ప్రజాస్వామ్యానికి నిలువటద్దంలా విద్యార్థి సంఘ ఎన్నికలు జరిగాయి. హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్ స్థానంతో పాటు పాఠశాల కౌన్సిల్ కు జరిగిన ఎన్నికల్లో 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉన్న విద్యార్థిని విద్యార్థులు రహస్య పద్ధతిలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తొలతగా ఆరో తరగతి విద్యార్థిని చి. వేదుల కృత్తిక (నిమ్మరాజు) తన ఓటు వేసి పోలింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జరిగింది.మరుసటి రోజు స్ట్రాంగ్ రూములను తెరిచి ఓట్ల లెక్కింపు జరిపించారు.

ఈ ఎన్నికల్లో అర్. తనుష్ (హెడ్ బాయ్) రేవతీ



శేషాద్రి (హెడ్ గర్ల్)హరి కీరత్ సింగ్ (డిప్యూటీ హెడ్ బాయ్) కావ్యా (డిప్యూటీ హెడ్ గర్ల్)గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ గవర్నింగ్ మాజీ సభ్యులు నిమ్మరాజు చలపతి రావు మాట్లాడుతూ విజేతలతో పాటు స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ప్రజాస్వామ్యం పరిడవిల్లా లంటే నూటికి నూరు శాతం ఎన్నికలు అవసరం అన్నారు. ఇందుకు పాఠశాల స్థాయిలో అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థలలో ఇలాంటి ఎన్నికలు ఎంతో అవసరమన్నారు.

ఈ సందర్భంలో స్కూలు ప్రిన్సిపల్ శ్రీమతి జి భారతి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో మరో ప్రపంచం చూసేందుకు ఏ విధంగా ముందడుగు వేయాలో విద్యార్థి దశలోనే శిక్షణ ఇస్తున్నామని ఈ ప్రక్రియ పాఠశాల నిబద్ధతకు నిదర్శనంగా నిలువగలదన్నారు. యువ అభ్యాసకాలతో బాధ్యత పౌర కర్తవ్యాన్ని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు చాలా ముఖ్యమని తాము భావిస్తున్నామన్నారు. ఇలాంటి ప్రక్రియలలో తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వీరిలో అంకితభావంతో విద్యార్థులకు మార్గదర్శకాలుగా నిలుస్తున్నారని శ్రీమతి భారతి అన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఆర్ఎస్ శెట్టి, కోఆర్డినేటర్ ఎం శ్రీనివాసరావు తదితరులు ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.

# బి.సి. సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 23: బి.సి. సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి డిమాండ్ చేశారు. యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ అధ్యక్షతన కర్నూలు జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు నేడు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నంది విజయలక్ష్మి మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల కడుపు కొడుతూ వార్డెన్ల దగ్గర నుండి ముడుపులు దండుకుంటున్న బి.సి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి




అవినీతిని ఆధారాలతో సహా నిరూపించడానికి యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక సిద్దంగా ఉందని ఆమె అన్నారు. జిల్లా కలెక్టరు గారు వెంకటలక్ష్మి ని పదవి నుండి తప్పించి విచారణ చేపడితే, ముడుపులు చెల్లించిన వార్డెన్లు, తన సొంత శాఖ ఉద్యోగులు అందరూ కూడా విచారణ లో పాల్గొని వాస్తవాలు తెలియజేస్తారని ఆమె తెలిపారు. కారుణ్య నియామకాల కోసం ఎంత లంచాలు తీసుకున్నది, ఫోన్ పే ల ద్వారా వెంకటలక్ష్మి అకౌంట్ కు చేరిన లంచాలపై జిల్లా కలెక్టరు పూర్తి విచారణ జరిపిస్తే అవినీతి తిమింగలం వెంకటలక్ష్మి అరాచకం బహిర్గతం అవుతుందని ఆమె అన్నారు. అవినీతి తిమింగలం, బి.సి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి ని పదవి నుండి తొలగించి విచారణ చేపట్టకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఆమె తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఈడిగ భారతమ్మ , ముడియం సునీత, కటికె భాను, దేవీబాయి, హుస్సేన్ బీ, రంగమ్మ, గొల్ల రేవతీ, ఖాసీంబీ, కొమ్ము పెద్దక్క, లక్ష్మీశ్వరీ, షేకూన్ బీ, దస్తగిరమ్మ, అమీనాబీ, ఎర్రకోట లక్ష్మి , చాకలి జయమ్మ, గుండెపోగుల ప్రభావతి, బోయలక్ష్మీ, మద్దమ్మ , వెంకటేశ్వరమ్మ , మిద్దె వెంకటలక్ష్మీ, ఇత్తడి లక్ష్మీ, ఖాజాబీ, గొల్ల జయమ్మ , నాగలక్ష్మమ్మ వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం వల్లనే సమాజంలో శాంతి

**-గుండ్లకొండ గ్రామంలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.**
**-డాక్టర్ మల్లు వెంకటరెడ్డి టిటిదే.**




ఆంధ్ర ప్రగతి దేవనకొండ జూలై 23:

సనాతన వైదిక ధర్మం ద్వారా మాత్రమే సమాజంలో శాంతి సుస్థిరతలు నెలకొంటాయని, అనూచానంగా వస్తున్న ఈ ధర్మాన్ని నేటి సమాజంలోని యువతకు అందించడం వలన అకృత్యాలు, అరాచకాలు తొలగిపోతాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో దేవనకొండ మండలం, గుండ్లకొండ గ్రామంలోని శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ప్రారంభం సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రామానుజ దాసు స్వామి శ్రీమద్రామాయణంపై సుదీర్ఘ ప్రసంగాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఈడిగ సుంకన్న, అనుమల ప్రకాశ్ గుప్త, కురువ ముని స్వామి, జి.గిడ్డన్న, కె.వెంకట రాముడు, రవిచంద్రా రెడ్డి, బి.అనంతయ్య, బి.రంగప్ప, ఇ.వెంకటేశ్, జె.శివ, లింగప్ప, బి.నాగప్ప, వి.తిరుపాలు, కె.మల్లమ్మ, బి.కౌలుట్ల తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన అభిరుచి మధు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 23:



కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు పెద్ద ఎత్తున నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం .అమరావతి నిర్మాణానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 15 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తూ , అమరావతి నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తామని తెలిపింది.పోలవరం నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా నిధులు విడుదల వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేటాయించాల్సిన నిధులు రాయలసీమ, ప్రకాశం ఉత్తరాంధ్ర కు విడుదల చేసి అభివృద్ధికి సహకారంవిశాఖ, చెన్నై , ఓర్వకల్లు పారిశ్రామిక అభివృద్ధికి కేంద్రం నిధులు విశాఖ స్టీల్ ప్లాంట్ కు 620 కోట్లు కీలకమైన పథకాల కింద ఏపీ కి కేంద్ర నిధులువిదేశీ సంస్థల సహాయంతో ఆంధ్రప్రదేశ్ కు నిధులు విశాఖ, చెన్నై పారిశ్రామిక కారిడార్ లో నోడ్ లకు ప్రత్యేక సాయంఈ బడ్జెట్ లో కేటాయించిన నిధుల తో ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి పరుగులు పెడుతుందిఆర్థికంగా నష్టాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అన్ని రకాలుగా ఆర్థికంగా సహకరించి ఆంధ్రా కు అండగా ఉంటామని నిధుల కేటాయింపు ద్వారా తెలియచేసింది. బడ్జెట్ లో నిధులు కేటాయించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మేము ఉన్నాం అని అండగా నిలిచిన కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన బీజేపీ నంద్యాల జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అభిరుచి మధు

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఎస్పీ కి అభినందనలు

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 23: నంద్యాల జిల్లాలో నూతన ఎస్పీగా వచ్చిన ఆదిరాజ్ సింగ్ రాణా ని రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కలిసి,దుశ్శాలువతో పుష్పగుచ్ఛమందచేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు కార్యక్రమాల గురించి ఆయనకు వివరించగా, ఎస్పీ హైవే పెట్రోలింగ్ వారికి సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్




పై శిక్షణ ఇవ్వాలని, మొబైల్స్ రావడం ద్వారా తప్పుడు బాటలు పడుతున్న విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సులు అత్యుత్తమ సమాజం కోసం నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

# దివ్యాంగుల గుర్తింపు కోసం ప్రత్యేక సర్వే

ఆంధ్ర ప్రగతి బిళ్ళలాపురం జూలై 23




నంద్యాల జిల్లా నంద్యాల మండలం బిళ్ళలాపురం గ్రామం లో డిస్ట్రిక్ట్ దిశబ్లెడ్ రెహబిలిటేషన్ సెంటర్ ప్రాజెక్ట్ మేనేజర్ కె. ఇస్మాయిల్ ఆదేశాల మేరకు వికలాంగుల గుర్తింపునకు సర్వే నిర్వహించడం జరిగినది. ఈ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశం దివ్యంగులకు సహాయ పరికరాల అవసరాన్ని అంచనావేసి, దివ్యంగుల కు కావలసిన, ట్రై సైకిల్స్, చంకా కర్రలు, చెవిటి మిస్సిషన్, వీల్ చైర్స్ లాంటి పరికరాలు వికలాంగులకు అందించడం జరుగుతుంది. డి డి ఆర్ సి ఫిజియో తేరపిస్ట్ అరుణ సుష్మ , స్పెషల్ ఎడ్యుకేటర్ శ్రావణి రెడ్డి మాట్లాడుతూ..నంద్యాల జిల్లా వాపత్యంగా వికలాంగుల కోసం పని చేసే సమస్థల సహకరొంతో వికలాంగులందరికి పరికరాలు ఉపాధి కల్పనా, ఫిజియో తిరపీ, వికలాంగుల తల్లిఫండ్రులకు కౌన్సిలింగ్, ఉపకార వేతనాలను అర్హులైన దివ్యంగుల కు అందిస్తామని తెలపండి జరిగింది ఈ కార్యక్రమం లో స్పెషల్ ఎడ్యుకేరేటర్ నాగరాజు మోబిలిటీ ఇంస్ట్రిక్టర్ వెంకటేశ్వర్లు డిస్సబేలేడ్ రైట్స్ వెల్ఫేర్ అసిసిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డి పి మస్తాన్ వలి, ఉసెనాలం, రసూల్ బీ, గురుమూర్తి, దానం బాబు, ప్రకాశం, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచుకుంటూ మెరుగైన వైద్య సేవలు అందించండి

**-యాళ్లూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 23: సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, టాయిలెట్లు, త్రాగునీరు తదితర సదుపాయాలపై పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ లో రోజుకు ఎన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు, అత్యవసర సమయాలలో ఎవరెవరు పనిచేస్తున్నారు, ఏ సమయం నుండి వైద్య సర్వీసులు అందిస్తున్నారు, వైద్య పరికరాల కొరత ఏమైనా ఉందా తదితర అంశాలపై కలెక్టర్ వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చిన్నపిల్లల డాక్టర్ అవసరం ఉందని వైద్య సిబ్బంది కలెక్టర్ కు నివేదించారు. అలాగే 2020 సంవత్సరం నుండి ఆసుపత్రి భవనం నిర్మాణంలో వుందని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. నిర్మాణంలోనున్న అసంపూర్తి ఆసుపత్రి భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండటంతో పాటు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.

# శ్రీశైలం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా తెలంగాణ మద్యం పట్టివేత

**-ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ వారి వద్ద నుండి 248 తెలంగాణ క్వార్టర్ బాటిల్లు స్వాధీనం - శ్రీశైలం ఇన్స్పెక్టర్ ప్రసాదరావు**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 23: ఈ దినం అనగా 23.07.24 వ తేదీ తెలంగాణ నుండి బస్సులో అక్రమంగా మద్యం తీసుకుని వస్తున్నారని రాబడిన సమాచారం మేరకు శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు మరియు వారి సిబ్బంది రఘునాథుడు, బాలకృష్ణ, మహేష్, నాగవేణి మొదలగు సిబ్బందితో శ్రీశైలం గ్రామంలోకి వచ్చిన టిఎస్ఆర్టిసి బస్సును తనిఖీ చేయగా ఇద్దరు మహిళలు అక్రమంగా మద్యం కలిగి ఉండడం జరిగింది వారిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి సుమారు 248 తెలంగాణ మద్యం క్వార్టర్ బాటిల్ లను స్వాధీనంలోనికి తీసుకొని వారిని రిమాండ్ కు పంపించడం జరిగింది.

**పట్టుబడిన ముద్దాయిల వివరాలు:** శ్రీశైలం గ్రామానికి చెందిన 1).రాత్లావత్ బుజ్జి బాయి, వయస్సు 39 సం.లు, భర్త: రామ్జీ నాయక్, నివాసం: H. No. 4-8-334, ST కాలనీ శ్రీశైలం గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా.

2).కేతావత్ శాంతి, వయస్సు 38 సం.లు, భర్త: కేతవత్ సుక్య, నివాసం: H. No 3-40/1, కొర్ర తాండ, ఐనోల్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా

# ఎన్ఎండి ఫిరోజ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన అర్షు అంజు



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 23: క్రీడల్లో జాతీయస్థాయిలో రాణిస్తున్న అర్షు అంజు నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ చాలామంది అమ్మాయిలు ఆటలు అంటేనే వెనకడుగు వేస్తారని తల్లిదండ్రుల ప్రోత్సాహం అంతగా ఉండదని అందులోనూ ఇతరులతో ముఖాముఖి తలపడే క్రీడల వైపు మొగ్గుచూపేవారు చాలా తక్కువగా ఉంటారని ఇలాంటి సవాలను స్వీకరించి ఆటలో దూకుడు ప్రదర్శిస్తూ కుస్తీ , హాకీ , పవర్ లిఫ్టింగ్ , గ్రాప్లింగ్ అద్భుత ప్రతిభ చాటుతో జాతీయస్థాయిలో రాణిస్తూ పథకాలు ప్రశంసలు అందుకుంటున్న అమ్మాయి నంద్యాల పట్టణం దేవ నగర్ కు చెందిన రజియాబి, దస్తగిరి దంపతుల కుమార్తె అయినా అర్షు అంజు అన్నారు. క్రీడల్లోనే కాకుండా చదువులో కూడా మంచి ప్రతిభ చూపుతుందన్నారు ఇలాంటి ప్రతిభ ఉన్నవాళ్లకి ఎల్లవేళలా నా సహాయ సహకారాలు ఉంటాయని ఫిరోజ్ తెలియజేశారు.

# కోటపాడు గ్రామంలో పేకాటరాయిల్లు అరెస్టు

## 6900 /- స్వాధీనం.

**-కొలిమిగుండ్ల ఇన్స్పెక్టర్ గోపీనాథ్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి కొలిమిగుండ్ల జులై 23: కోటపాడు గ్రామంలో నీళ్ల ట్యాంకు వద్ద పేకాట ఆడుతున్నట్లు కొలిమిగుండ్ల పోలీసులకు సమాచారం అందడంతో విషయం తెలుసుకున్న సీఐ,గోపీనాథ్ రెడ్డి. తన సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకొని పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 6900 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ గోపీనాథ్ రెడ్డి తెలిపారు.

# శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించండి

**-విద్యార్థుల ఎన్రోల్మెంట్ ను 120కి పెంచండి. - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 23: దేశవ్యాప్తంగా విద్యాభివృద్ధి చేయడమే ఆశయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని పకట్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ప్రధానోపాధ్యాయులను సూచించారు. మంగళవారం నంద్యాల పట్టణం బొమ్మల సత్రంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా విద్యా నైపుణ్యాలపై పిల్లలకు స్పష్టంగా అర్థమయ్యే రీతిలో శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులను సూచించారు. విద్యార్థులందరికీ స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేసామని అన్నింటినీ ప్రతిరోజూ వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సరఫరా చేసిన యూనిఫామ్ ను త్వరగా కుట్టించుకుని జిల్లాలోని విద్యార్థులందరూ ఆగస్టు ఒకటవ తేదీనుండి తప్పనిసరిగా యూనిఫామ్ ధరించేలా చర్యలు తీసుకోవాలని డీఈఓ సుధాకర్ రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. యూనిఫామ్ ధరించే విషయంలో ఎవరికీ ఎలాంటి మినహాయింపులు లేవని ఆమె తెలిపారు. అనంతరం పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎఫ్ ఎల్ ఎం భాష, గణితంలో మూలభావనల కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు ఎఫ్ ఎల్ ఎం కొరకు ప్రభుత్వం సరఫరా చేసిన బోధన, అభ్యసన ఉపకరణాలు తో పాటు ఉపాధ్యాయులు స్వంతంగా తయారుచేసిన టిఎల్ఎం ను కూడ కలెక్టర్ పరిశీలించారు. భాషపై అవగాహనలో ఐదవ తరగతి విద్యార్థులతో ద్విత్వాక్షరాలు, సంయుక్తాక్షరాలపై తయారు చేసిన టిఎల్ఎం పరిశీలిస్తూ విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. వారి దగ్గరున్న కార్డ్స్ లోని పదాలను గురించి అడుగుతూ వాటి గురించి పిల్లలకు తెలిసిన రీతిలో వాక్యాలు చెప్పించారు. గణితంలో ఉపాధ్యాయులు సంఖ్యా భావనలు, చతుర్విధ గణిత ప్రక్రియలపై తయారు చేసిన వివిధ నమూనాలను కలెక్టర్ పరిశీలించారు. శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు హాజరైన తల్లిదండ్రులతో వారి పిల్లలకు అందుతున్న విద్యాబోధన, స్టూడెంట్ కిట్స్, మధ్యాహ్న భోజనం గురించి కలెక్టర్ ఆరా తీశారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఉన్న టాయిలెట్లను పరిశీలిస్తూ... పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి నెలలో ఒకరోజు తప్పనిసరిగా అన్ని పాఠశాలల్లో స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలో ప్రస్తుతం ఉన్న 93 విద్యార్థుల ఎన్రోల్మెంట్ ను ఈ నెల చివరిలోగా 120 మంది విద్యార్థులు ఎన్రోల్మెంట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని హెడ్మాస్టర్ ను ఆదేశించారు. సమీపంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలోని పిల్లలను కూడా పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ లలిత, నంద్యాల మండల విద్యాధికారి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**-విష జ్వరాలు రాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోండి.**
**-జిల్లా వైద్యాధికారి వెంకటరమణ.**







**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జూలై 23:**

ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో ముందస్తు జాగ్రత్త చర్యలు లో భాగంగా ఆరోగ్య సలహాలు,సూచనలు పాటించి విష జ్వరాలు భారీన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడు కోవాలి అని నంద్యాల జిల్లా ప్రభుత్వ వైద్య అధికారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మురుగు కాలువలు లో నీరు రహదారులు మీద ప్రవహించడం వలన దోమలు, ఈగలు,సంచరించడం, నదుల ద్వారా ప్రవహించే కొత్తనీ రు కుళాయి లు ద్వారా సేకరించిన కలుషితం నీరు త్రాగటం వలన , ఇంటి పరిసరాలు అపరిశు భ్రంగా అపరిశుభ్రంగా వుండటం వలన, శారీరక శుభ్రత లోపించడం, ఆహారం తీసుకొనే సమయంలో చేతులు ,కాళ్ళు ముఖము,పరిశుభ్రంగా కడుగుకోకుండా ఆహారం తీసుకోవడం వలన అనేక రకాల వ్యాధి కారక వైరస్ ,బాక్టీరియా వ్యాధులు సంక్ర మించి వాంతులు, విరోచనాలు, మలేరియా,టైఫాయిడ్, డెంగ్యూ లాంటి ప్రాణాంతకమైన వ్యాధులు సంక్రమించే అవకాశాలు ఎక్కువ శాతం వుండటం జరుగుతున్నందున ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి,ముఖ్యంగా చిన్న పిల్లలు పట్ల పెద్దలు జాగ్రత్తలు వహించాలని కోరారు. ఎవరైనా అనారోగ్యానికి గురి అయినట్లయితే నిర్లక్ష్యం చేయకుండా ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ఉచిత వైద్యం ద్వారా చికిత్స పొంది ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాల సూపండెంట్ సుజాత తదితరులు ఉన్నారు.

# ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను చేరవేస్తున్న ఆటోలు సీజ్ కేసు నమోదు.

**-వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి,లేకుంటే చర్యలు తప్పవు.**
**-ఆళ్లగడ్డ రూరల్ ఇన్స్పెక్టర్ హనుమంత నాయక్**



ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జూలై 23: నంద్యాల జిల్లా పోలీసు వారు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ. అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు రోడ్డు ప్రమాదాలు నివారణ మరియు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా భాగంగా నేడు ఆళ్లగడ్డ రూరల్ ఇన్స్పెక్టర్ హనుమంత నాయక్ పర్యవేక్షణలో ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై నరసింహులు ఆధ్వర్యంలో వారి సిబ్బంది సహాయంతో అహోబిలం రోడ్డు నందువాహన తనిఖీలు చేపట్టగా పరిమితికి మించి ప్రయాణికులను లేదా తమవారిని ఎక్కించుకొని ప్రయాణం చేయడం ఎక్కువ మంది ప్రమాదానికి గురౌతు ప్రాణాలుకోల్పోతున్నారని తెలియజేయడం జరిగింది . మరియు ట్రాఫిక్ ,రోడ్డు భద్రతా నియమాల గురించి ఎన్నిసార్లు చెప్పినా,అవగాహన కల్పించిన మాట వినని వాహనదారులపై చర్యలలో భాగంగా సదరు ఆటోను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. కావున ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ ,రోడ్డు భద్రతా నిభందనలు పాటించాలని లేనిఎడల పోలీసు వారు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని , అలాగే లైసెన్స్ రద్దు కోరకు చర్యలు తీసుకుంటాం. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్,రోడ్డు భద్రతా నిభందనలు పాటించాలని లేనియెడల పోలీసు వారు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ప్రజలను మరోసారి మోసం చేయడానికె ఈ బడ్జెట్.!

(మొదటి పేజీ తరువాయి)

అర్థరాత్రి అద్భుత ప్రకటన అంటూ నానా హడావిడి చేశారు. ప్రత్యేక హోదాతో రాష్ట్రం స్వర్గం అవుతుందా? అంటూ కామెంట్ చేసి రాష్ట్రం హక్కుపై ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా తన చేతులతో తానే నీళ్లు జల్లాడు చంద్రబాబు. ప్రత్యేక ఆర్థిక సహాయంతో రాష్ట్రం రూపురేఖలు సమూలంగా మారిపోతాయన్న భావనను కలిగించి, ఎల్లోమీడియాతో ఊదరగొట్టించి.. చివరకు ఏమీ జరగలేదన్నది ప్రజలకు తెలియంది కాదు. ఇవ్వాళ కూడా అలాంటి ప్రచారాలు చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు' అని వైసీపీ విమర్శలు చేసింది.'విభజన చట్టంలో పేర్కొన్న అంశాలు, ఇచ్చిన హామీలు, ఆ తర్వాత ప్రధానమంత్రి పార్లమెంటులో ఇచ్చిన హామీలు.. ఇవన్నీ రాష్ట్రానికి ఒక హక్కు కింద రావాల్సినవి. ప్రత్యేక హోదా ఇస్తే వచ్చే ప్రయోజనాలు ఏ ప్యాకేజీతో తీరుతాయి? ఏ సర్దుబాట్లతో భర్తీ అవుతాయి? పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలకు సంబంధించి రూ.55,656.87 కోట్ల ఆమోదం అంశం పెండింగ్‌లో ఉంది. దీనికి ఓకే చెప్పి ఆ నిధులను తెప్పించుకోకపోతే పోలవరం పూర్తయ్యేది ఎలా? పోలవరంలో తక్షణ పనుల కోసం వైసీపీ ప్రభుత్వం పదేపదే ఒత్తిడి తెస్తే రూ.12వేల కోట్లు ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం అంగీకరించింది. ఆ నిధులు రాకుండా చంద్రబాబు అడ్డుకున్నారు' అని ఆరోపణలు చేసింది. విభజన చట్టంలో వెనుకబడ్డ జిల్లాలకు ఏడాది రూ.50 కోట్లు చొప్పున ప్రతి ఏటా ఇస్తామని విభజన చట్టంలో హామీ ఇచ్చారు. నీతి ఆయోగ్ రూ. 2,100 కోట్లు సిఫార్సు చేస్తే కేంద్రం 2014-15 నుంచి మొదటి మూడేళ్లపాటు ఇచ్చింది రూ.1,050 కోట్లు. తర్వాత నిధులు విడుదల ఆపేసింది. మరి ఇప్పుడు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటనతో అదనంగా వచ్చేది ఏముంది? ఇవ్వాల్సిన పెండింగ్ డబ్బులు ఇస్తారా? లేదా అంతకంటే ఎక్కవ ఇస్తారా? తాను గతంతో డిమాండ్ చేసినట్టుగా బుందేల్‌ఖండ్ ప్యాకేజీ తరహాలో చంద్రబాబు రూ.22వేల కోట్లు తెస్తారా?' అని ప్రశ్నించింది.